रिजिस्ट्री सं डी--२२१
Registered No. D–221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 *Paise*
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

**असाधारण**
**EXTRAORDINARY**
**అసాధారణ**

**भाग XVI अनुभाग 1**
**Part XVI Section 1**
**భాగము XVI అనుభాగము 1**

**प्राधिकार से प्रकाशित**
**PUBLISHED BY AUTHORITY**
**ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది**



| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ५ जुलै, १९९३/१७ आषाढ़, १९१५ शक | खण्ड ८ |
| No. 2 | New Delhi | Monday | 5th July, 1993/17th Ashada, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 5 జూలై, 1993/17 ఆషాడ, 1915 శక | సంపుటము 8 |



## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th June, 1993/9th Ashada, 1915 Saka

The translations in Telugu of the following, namely :–

(1) The Payment of Wages Act, 1936 (Act 4 of 1936); (2) The Equal Remuneration Act, 1976 (Act 25 of 1976); (3) The Employees Liability Act, 1938 (Act 24 of 1938) and (4) The Minimum Wages Act, 1948 (Act 11 of 1948) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts therof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 28 జూన్, 1993/9 ఆషాఢ, 1915 శక

ఈ క్రింది చట్టములు, అనగా :--

(1) ది పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్టు, 1936 (1936 లోని 4వ చట్టము); (2) ది ఈక్వల్ రెమ్యూనరేషన్ యాక్టు, 1976 (1976 లోని 25వ చట్టము); (3) ది ఎంప్లాయర్స్ లైబిలిటీ యాక్టు, 1938 (1938 లోని 24వ చట్టము) మరియు (4) ది మినిమమ్ వేజెస్ యాక్టు, 1948 (1948 లోని 11వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సమాన ప్రతిమూల్య చట్టము, 1976

(1976 లోని 25వ చట్టము)

(11 ఫిబ్రవరి, 1976)

పురుష మరియు స్త్రీ కార్మికులకు సమాన ప్రతిమూల్యము చెల్లించుటకును, ఉద్యోగము విషయంలో, పురుషుడు లేక స్త్రీ అను ఆధారంపై స్త్రీలపట్ల విభేదము చూపుటను నివారించుటకును మరియు అందుకు సంబంధించిన లేక అనుషంగికమైన విషయముల కొరకును నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఇరువది ఏడవ సంవత్సరంలో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది.

## అధ్యాయము I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును సమాన ప్రతిమూల్య చట్టము, 1976 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, ఈ చట్టము చేయబడినప్పటి నుండి మూడు సంవత్సరములు దాటకుండ కేంద్ర ప్రభుత్వం అధిసూచన ద్వారా, నియతం చేయునట్టి తేదీన అమలు లోనికి వచ్చును. వేర్వేరు స్థాపనలకు, లేక ఉద్యోగాలకు వేర్వేరు తేదీలను నియతం చేయవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగానున్ననే తప్ప,—

(ఏ) "సముచిత ప్రభుత్వము" అనగా,—

(i) కేంద్ర ప్రభుత్వంగాని, రైల్వే పాలకవర్గంగాని నిర్వహిస్తున్న లేక కేంద్ర ప్రభుత్వం యొక్క లేక రైల్వేపాలకవర్గం యొక్క ప్రాధికారం క్రింద నిర్వహింపబడుచున్న ఏదైన ఉద్యోగానికి సంబంధించి లేక ఏదేని బ్యాంకింగు కంపెనీ, గని, తైలక్షేత్రం లేక పెద్ద ఓడరేవుకు లేక ఒక కేంద్ర చట్టము ద్వారా గాని దాని క్రింద గాని స్థాపించబడిన ఏదైన కార్పొరేషనుకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం అనియు,

(ii) ఏదేని ఇతర ఉద్యోగానికి సంబంధించి, రాజ్య ప్రభుత్వం అనియు,

అర్థము;

(బీ) "ఈ చట్ట ప్రారంభము" అనగా, ఒక స్థాపనకు లేక ఉద్యోగానికి సంబంధించి, ఆ స్థాపన లేక ఉద్యోగం విషయంలో ఈ చట్టము అమలులోనికి వచ్చు తేదీ అని అర్థము;

(సీ) "నియామకుడు" అను పదమునకు, గ్రాట్యుటీ (ఉపదానము) 1972 లోని 39. చెల్లింపు చట్టము, 1972 లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎఫ్)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుడును;

(డీ) "పురుషుడు" మరియు "స్త్రీ" అనగా ఏ వయసువారైనను, క్రమముగా మగ మరియు ఆడ మనుష్యులని అర్థము;

(ఇ) "అధిసూచన" అనగా రాజపత్రములో ప్రచురించిన అధిసూచన అని అర్థము;

(యఫ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జీ) "ప్రతిమూల్యము" అనగా ఉద్యోగం విషయంలో లేక అట్టి ఉద్యోగంలో చేసిన పని విషయంలో నియమింపబడిన వ్యక్తికి, అభివ్యక్తమైనవైనను గర్భితమైనవైనను ఆ ఉద్యోగ కాంట్రాక్టు నిబంధనలను పాటించియుండినచో, నగదు రూపంలోగాని వస్తురూపంలోగాని చెల్లించదగు మూలవేతనము, లేక జీతము మరియు ఎటువంటివైనను ఏవేని అదనపు ఉపలబ్ధులు అని అర్థము;

(హెచ్) "ఒకే పని లేక అదే రకపు పని" అనగా ఏ పనిని అదేరకపు పని పరిస్థితులలో పురుషుడు చేసినను, స్త్రీ చేసినను, ఆ పనికి సంబంధించి ఉండవలసిన నైపుణ్యము, చేయవలసిన కృషి మరియు ఉండవలసిన బాధ్యత ఒకటే అయియుండునో మరియు పురుషునికి అవసరమైన నైపుణ్యము, కృషి మరియు బాధ్యతలకు మరియు స్త్రీకి అవసరమైన నైపుణ్యము, కృషి మరియు బాధ్యతలకు మధ్య ఏదేని వ్యత్యాసము ఉన్నచో, అట్టి వ్యత్యాసము ఉద్యోగపు నిబంధనలను మరియు షరతులనుబట్టి ఆచరణరీత్యా అంత ముఖ్యమైనది కానప్పుడు ఆ పని అని అర్థము;

(ఐ) "కార్మికుడు" అనగా ఏ స్థాపనకు లేక ఉద్యోగమునకు సంబంధించి ఈ చట్టము అమలులోనికి వచ్చినదో అట్టి ఏదేని స్థాపనలోని లేక ఉద్యోగంలోని కార్మికుడు అని అర్థము;

(జె) ఈ చట్టములో ఉపయోగించబడి నిర్వచింపబడక పారిశ్రామిక 1947 లోని 14. వివాదముల చట్టము, 1947లో నిర్వచింపబడిన పదములు, పదబంధములు ఆ చట్టములో ఆయా పదములకు మరియు పదబంధములకు ఈయబడిన అర్థములనే కలిగియుండును.

**చట్టము అధిగమించు ప్రభావము కలిగియుండుట.**

3. ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము చేసినదైనను తరువాత చేసినదైనను ఏదేని ఇతర శాసనములో లేక ఏదేని అధినిర్ణయము, కరారు లేక సేవా కాంట్రాక్టు నిబంధనలలో లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ప్రభావము కలిగియున్న ఏదేని పత్రములో అందుకు అననుగుణముగా ఏమి ఉన్నప్పటికిని ఈ చట్టపు నిబంధనలు అమలు కలిగియుండును.

## అధ్యాయము 2

## పురుష మరియు స్త్రీ కార్మికులకు సమాన రేట్ల చొప్పున ప్రతిమూల్యమును చెల్లించుట మరియు తదితర విషయములు

ఒకే పనికి లేక అదే రకపు పనికి పురుష మరియు స్త్రీ కార్మికులకు సమాన ప్రతిమూల్యమును చెల్లించుట నియామకుని కర్తవ్యమై ఉండుట.

4. (1) ఏ నియామకుడు గాని ఒక స్థాపనలో లేక ఉద్యోగములో తాను నియమించిన ఎవరేని కార్మికునికి, నగదురూపేణ చెల్లించవలసినదైనను, వస్తు రూపేణ చెల్లించవలసినదైనను ప్రతిమూల్యమును, ఆ స్థాపనలో లేక ఉద్యోగంలో ఒకే పని లేక అదే రకపు పని చేయుటకు ఇతర లింగపు కార్మికులకు ప్రతిమూల్యమును తాను ఏ రేట్ల చొప్పున చెల్లించవలసియుండునో, అంతకన్న తక్కువ అనుకూలమైన రేట్ల చొప్పున చెల్లించరాదు.

(2) ఏ నియామకుడు గాని, ఉపపరిచ్ఛేదం (1) నిబంధనలను పాటించు నిమిత్తం, ఏ కార్మికుని ప్రతిమూల్యపు రేట్లనైనను తగ్గించరాదు.

(3) ఒక స్థాపనలో లేక ఉద్యోగములో ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము పురుష మరియు స్త్రీ కార్మికులకు ఒకే పనికి లేక అదే రకపు పనికి చెల్లించవలసిన ప్రతిమూల్యపు రేట్లు, కేవలం పురుషుడు లేక స్త్రీ అను ఆధారంపై, వేరువేరుగా ఉన్నయెడల, అప్పుడు అట్టి రేట్లలో (రెండే రేట్లున్న సందర్భాలలో) అధికతరమైన రేటుగాని, సందర్భానుసారంగా, (రెండు కన్న ఎక్కువ రేట్లు ఉన్న సందర్భంలో) అధికతమమైన రేటుగాని, ఈ చట్ట ప్రారంభమున మరియు అట్టి ప్రారంభం నుండి, అట్టి పురుష కార్మికులకు మరియు స్త్రీ కార్మికులకు ప్రతిమూల్యము చెల్లించవలసిన రేటు అయియుండును:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు, ఈ చట్టపు ప్రారంభమునకు పూర్వము అతడు లేక ఆమె చేసిన సేవనుబట్టి అతనికి లేక ఆమెకు చెల్లించవలసిన ప్రతిమూల్యపు రేటును సవరించుటకు కార్మికునికి హక్కు కలుగజేయునదిగా భావించరాదు.

పురుష మరియు స్త్రీ కార్మికులను భర్తీచేసుకొనునపుడు ఎట్టి విభేదమును చూపరాదు.

5. ఈ చట్ట ప్రారంభమున మరియు అప్పటి నుండి ఏ నియామకుడు గాని ఒకే పనికి లేక అదేరకపు పనికి భర్తీ చేయునపుడు లేక ప్రమోషనులు, శిక్షణ లేక బదిలీవంటి భర్తీకి తదనంతరపు సేవా షరతు దేనిలోగాని, తత్సమయమున అమలు నందున్న ఏదేని శాసనము ద్వారా గాని దాని క్రింద గాని అట్టి (16-12-87 నుండి) పనిలో స్త్రీల నియామకముపై నిషేధము లేక నిర్బంధన ఉన్నయెడలనే తప్ప; స్త్రీల పట్ల ఎట్టి విభేదమును చూపరాదు:

అయితే, ఈ పరిచ్ఛేదములోని నిబంధనలు, ఒక స్థాపనలోగాని ఉద్యోగంలో గాని పదవులలో భర్తీచేయు విషయములో, అనుసూచిత కులములు లేక అనుసూచిత జనజాతులు, మాజీ సైనికులు, తీసివేయబడిన (రిట్రెంచి అయిన) ఉద్యోగులు లేక ఏదేని ఇతర తరగతి లేక వర్గపు వ్యక్తులకు గల ఏదేని పూర్వికతకు లేక ప్రత్యేకింపుకు భంగము కలిగించవు.

సలహా కమిటీ.

6. (1) సముచిత ప్రభుత్వం, స్త్రీలకు మరిన్ని ఉద్యోగావకాశాలు కలుగజేయు నిమిత్తం, కేంద్ర ప్రభుత్వం అధిసూచన ద్వారా ఈ విషయంలో నిర్దిష్టపరచునట్టి స్థాపనలలో గాని ఉద్యోగాలలోగాని ఏ మేరకు స్త్రీలను నియోగించవచ్చునను విషయమును గురించి తమకు సలహానిచ్చుటకై, ఒక్కటి లేక అంతకెక్కువ సలహా కమిటీలను ఏర్పాటు చేయవలెను.

(2) ప్రతి సలహా కమిటీలోను పదిమందికి తక్కువ గాకుండా సముచిత ప్రభుత్వం నామనిర్దేశము చేయునట్టి వ్యక్తులుండవలెను. వీరిలో సగము మంది స్త్రీలు ఉండవలెను.

(3) సలహా కమిటీ, తన సలహా నొసగునప్పుడు, సంబంధిత స్థాపనలో లేక ఉద్యోగంలో నియమింపబడిన స్త్రీల సంఖ్య, పని స్వభావము, పనివేళలు, ఆ ఉద్యోగానికి స్త్రీల యోగ్యత, సందర్భానుసారంగా, అంశకాలిక ఉద్యోగంతో కలుపుకొని స్త్రీలకు మరిన్ని ఉద్యోగావకాశాలు కలుగజేయవలసిన ఆవశ్యకతను, కమిటీ సబబని తలచునట్టి ఇతర సంబంధిత విషయాలను దృష్టియందుంచుకొనవలెను.

(4) సలహా కమిటీ తమ ప్రక్రియను తామే క్రమబద్ధం చేసుకొనవలెను.

(5) సలహా కమిటీ తనకు యిచ్చిన సలహాను పర్యాలోచించిన పిమ్మట మరియు విన్నపం చేసుకొనుటకు స్థాపనలోని లేక ఉద్యోగంలోని సంబంధిత వ్యక్తులకు అవకాశము నొసగిన పిమ్మట, సముచిత ప్రభుత్వం, స్త్రీ కార్మికుల నియామకమునకు సంబంధించి, తాము సబబని తలచునట్టి ఆదేశములను జారీచేయవచ్చును.

క్లెయిములను, ఫిర్యాదులను ఆకర్ణించి, నిర్ణయము నొసగుటకు ప్రాధికారులను నియమించుటకై సముచిత ప్రభుత్వమునకు అధికారము.

7. (1) సముచిత ప్రభుత్వం అధిసూచన ద్వారా శ్రామిక అధికారి (లేబరు ఆఫీసరు) హోదాకన్న తక్కువ కాకుండా, తాము సబబని తలంచునట్టి అధికారులను,–

(ఏ) ఈ చట్టమునందలి ఏదేని నిబంధన యొక్క ఉల్లంఘనను గురించిన ఫిర్యాదులను;

(బీ) ఒకే పనికై లేక అదేరకపు పనికై పురుష మరియు స్త్రీ కార్మికులకు సమానరేట్ల చొప్పున వేతనములు చెల్లించకపోవుట వలన ఉత్పన్నమైన క్లెయిములను,

ఆకర్ణించి, నిర్ణయము నొసగు నిమిత్తం ప్రాధికారులుగా నియమించవచ్చును. మరియు అదే లేదా తదుపరి అధిసూచన ద్వారా, అట్టి ప్రతి ప్రాధికారి ఏ స్థానిక హద్దులలోపల తన అధికారితను వినియోగించవలెనో ఆ స్థానిక హద్దులను నిశ్చయించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన ప్రతి ఫిర్యాదును లేక క్లెయిమును విహితపరచునట్టి రీతిలో చేయవలెను.

(3) రెండు లేక అంతకెక్కువ పనులు అదేరకపువి లేక అటువంటి పనులే అగునా కాదా అను ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనచో, దానిపై, ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన ప్రాధికారి నిర్ణయము నొసగవలెను.

(4) ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన ప్రాధికారికి ఫిర్యాదు లేక క్లెయిము చేయబడినయెడల, ఆ ప్రాధికారి, దరఖాస్తుదారుకు నియామకునికి ఆకర్ణింపబడుటకు ఒక అవకాశము నొసగిన పిమ్మటను తాము ఆవశ్యకమని భావించునట్టి పరిశీలన జరిపిన తరువాతను,–

(i) ఒకే పనికి లేక అదేరకపు పనికి పురుష మరియు స్త్రీ కార్మికులకు సమానరేట్ల చొప్పున వేతనములు చెల్లించకపోవుట వలన ఉత్పన్నమైన

క్లెయిము విషయములో, వాస్తవముగా చెల్లించిన మొత్తము కంటె అతనికి చెల్లించ దగిన వేతనము ఎంత ఎక్కువగా ఉండునో ఆ మొత్తమును అతనికి చెల్లించవలెనని;

(ii) ఫిర్యాదు విషయములో, ఈ చట్టములోని ఏ నిబంధన గాని ఉల్లంఘించకుండా చూచుటకు నియామకుడు తగిన చర్యలు తీసుకొనవలెనని–

ఆదేశించవచ్చును.

(5) ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన ప్రతి ప్రాధికారి, సాక్ష్యము తీసికొనుటకు, సాక్షులను హాజరగునట్లు దస్తావేజులు తప్పనిసరిగా దాఖలు చేయునట్లు చేయుటకు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఒక 1908 లోని 5. సివిలు న్యాయస్థానపు అధికారములన్నింటిని కలిగియుండును. మరియు అట్టి ప్రతియొక ప్రాధికారిని క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని 195వ 1974 లోని 2. పరిచ్ఛేదము మరియు అధ్యాయము 26 యొక్క అన్ని ప్రయోజనముల నిమిత్తము ఒక సివిలు న్యాయస్థానంగా భావించవలెను.

(6) ఏదేని ఫిర్యాదుపై లేక క్లెయిముపై ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన ప్రాధికారి చేసిన ఏదైన ఉత్తరువు మూలముగా వ్యధితుడైన ఎవరేని నియామకుడు గాని కార్మికుడు గాని, సముచిత ప్రభుత్వం అధిసూచన ద్వారా ఈ విషయంలో నిర్దిష్టపరచునట్టి ప్రాధికారికి, అట్టి ఉత్తరువు తేదీనుండి ముప్పది దినముల లోపల అపీలు చేసుకొనవచ్చును. ఆ ప్రాధికారి, అపీలును ఆకర్ణించిన పిమ్మట, ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో, అట్టి ఉత్తరువును ఖాయపరచ వచ్చును, మార్పు చేయవచ్చును లేక విపర్యస్తము (తలక్రిందులు) చేయవచ్చును. అట్టి ప్రాధికారిచేయు ఉత్తరువుపై ఇంకెట్టి అపీలు ఉండదు.

(7) ఉపపరిచ్ఛేదం (6)లో నిర్దేశించబడిన ప్రాధికారి, అపీలుదారు ఉప పరిచ్ఛేదం (6)లో నిర్దిష్టపరచిన కాలావధి లోపల అపీలు చేసుకొనకుండా చాలినంత కారణము మూలంగా నివారింపబడెనని తాను తృప్తిచెందినచో, ముప్పది దినముల అదనపు కాలావధిలోపల, కాని అటుమీదట కాకుండా, అపీలు చేసుకొనుటకు అనుమతించవచ్చును.

(8) ఈ పరిచ్ఛేదము క్రింద నియమింపబడిన ప్రాధికారి నిర్ణయమువల్ల ఎవరేని నియామకుని నుండి రావలసిన డబ్బును రాబట్టుకొనుటకు, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 33–సి పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) యొక్క 1947 లోని 14. నిబంధనలు వర్తించును.

## అధ్యాయము 3

## వివిధ విషయములు

8. ఈ చట్ట ప్రారంభమున మరియు అప్పటి నుండి ప్రతి నియామకుడు, తాను నియమించిన కార్మికులకు సంబంధించి, విహితపరచబడునట్టి రిజిస్టర్లను, ఇతర దస్తావేజులను నిర్వహించవలెను. (రిజిస్టర్లను నిర్వహించుట నియామకుల కర్తవ్యమై యుండును.)

9. (1) సముచిత ప్రభుత్వం అధిసూచన ద్వారా తాము సబబని తలంచు ఇన్‌స్పెక్టర్లు. నట్టి వ్యక్తులను ఈ చట్టము యొక్క నిబంధనలను లేక ఈ చట్టము క్రింద చేసిన

నియమములను నియామకులు పాటించుచున్నారా లేదా అను దానిని గురించి దర్యాప్తు జరుపు నిమిత్తం ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును మరియు ఇన్‌స్పెక్టరు అట్టి దర్యాప్తు ఏ స్థానిక హద్దులలోపల చేయవచ్చునో ఆ స్థానిక హద్దులను నిశ్చయించవచ్చును.

(2) ప్రతి ఇన్‌స్పెక్టరును భారత శిక్షా స్మృతి 21వ పరిచ్ఛేదపు భావపరిధి
1860 లోని 45. లోపల ఒక పబ్లికు సేవకుడైనట్లు భావించవలెను.

(3) ఇన్‌స్పెక్టరు, తన స్థానిక అధికారితా పరిధిలో ఎచ్చటనైనను,-

(ఏ) యుక్తమైన ఏ సమయములోనైనను తాను సబబని తలంచునట్టి సహాయముతో ఏదేని భవనము, ఫ్యాక్టరీ, ఆవరణ లేక జలయానంలో ప్రవేశించవచ్చును;

(బీ) కార్మికుల నియామకమునకు సంబంధించిన ఏవేని రిజిస్టర్లను, మస్టరు పట్టికలను లేక ఏవేని ఇతర దస్తావేజులను దాఖలు చేయవలసినదిగా ఎవరేని నియామకుణ్ని ఆదేశించవచ్చును;

(సీ) ఈ చట్టపు నిబంధనలు పాటించబడుచున్నవా లేక పాటించబడినవా అనునది తెలిసికొను నిమిత్తం, అక్కడికక్కడే గాని ఇతరత్రాగానీ ఎవరేని వ్యక్తి సాక్ష్యమును తీసికొనవచ్చును;

(డీ) నియామకుణ్ని, అతని ఏజెంటును లేక సేవకుణ్ని లేక స్థాపన యొక్క లేదా దానితో సంబంధంగల ఏదేని ఆవరణ యొక్క బాధ్యత వహించునట్లుగా కనుగొనబడిన ఎవరేని ఇతర వ్యక్తిని లేక స్థాపనలో కార్మికుడుగా వున్నట్లు లేక వుండినట్లుగా విశ్వసించుటకు ఇనస్పెక్టరుకు యుక్తమైన కారణముగల ఎవరేని వ్యక్తిని పరీక్షించవచ్చును:

(ఇ) స్థాపనకు సంబంధించి ఈ చట్టము క్రింద నిర్వహించిన ఏదేని రిజిస్టరు లేక ఇతర దస్తావేజు నుండి నకళ్లు లేక ఉదాహృతులు తీసికొనవచ్చును.

(4) ఏదేని రిజిస్టరును లేక ఇతర దస్తావేజును దాఖలు చేయవలసినదని గాని ఏదేని సమాచారము నీయవలసినదనిగాని ఇనస్పెక్టరు అభ్యర్థించిన ఏ వ్యక్తియైనను అట్టి అభ్యర్థనను పాటించవలెను.

శాస్తులు. 10. (1) ఈ చట్టము ప్రారంభమైన తరువాత, ఎవరేని నియామకుడు, ఈ చట్టము ద్వారా గాని లేక ఈ చట్టము క్రింద గాని ఈ క్రింది విధంగా చేయవలసినదిగా కోరబడియుండియు-

(ఏ) తాను నియమించిన కార్మికులకు సంబంధించి, ఏదేని రిజిస్టరును లేక ఇతర దస్తావేజును నిర్వహించుటలో లోపం చేసినచో లేక నిర్వహించకుండినచో, లేక

(బీ) కార్మికుల నియామకమునకు సంబంధించిన ఏదేని రిజిస్టరును, మస్టరు పట్టికను లేక ఇతర దస్తావేజును దాఖలు చేయుటలో లోపం చేసినచో లేక దాఖలు చేయకుండినచో, లేక

(సీ) ఏదేని సాక్ష్యము నిచ్చుటలో లోపం చేసినచో లేక ఇచ్చుటకు నిరాకరించినచో లేక అతని ఏజెంటును, సేవకుణ్ణి, లేక స్థాపన యొక్క బాధ్యత వహించిన ఎవరేని ఇతర వ్యక్తినిగాని ఎవరేని కార్మికుని గాని సాక్ష్యము ఈయకుండా నివారించినచో, లేక

(డీ) ఏదేని సమాచారము నిచ్చుటలో లోపం చేసినచో లేక ఇచ్చుటకు నిరాకరించినచో,

అతడు ఒక మాసము దాక ఉండగల కాలావధికి సాధారణ కారావాసంతో గాని పదివేల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో గాని లేక ఈ రెండింటితో గాని శిక్షింపదగి యుండును.

(2) ఈ చట్టము ప్రారంభమైన తరువాత ఎవరేని నియామకుడు—

(ఏ) ఈ చట్టపు నిబంధనలను ఉల్లంఘించి ఏదేని భర్తీచేసినచో, లేక

(బీ) ఒకే పనికి లేక అదేరకపు పనికి పురుష మరియు స్త్రీ కార్మికులకు అసమానమైన రేట్ల చొప్పున ఏదేని ప్రతిమూల్యమును చెల్లించినచో, లేక

(సీ) ఈ చట్టపు నిబంధనలను ఉల్లంఘించి పురుష మరియు స్త్రీ కార్మికుల మధ్య ఏదేని విభేదమును చూపినచో, లేక

(డీ) 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (5) క్రింద సముచిత ప్రభుత్వం చేసిన ఏదేని ఆదేశమును నెరవేర్చుటలో లోపం చేసినచో లేక నెరవేర్చనిచో,

అతడు, మొదటి అపరాధమునకై పదివేల రూపాయలకు తక్కువ కాని, అయితే ఇరవై వేల రూపాయల దాకా వుండగల జుర్మానాతో లేక మూడు మాసములకు తక్కువ కాని అయితే, ఒక సంవత్సరం దాకా వుండగల కాలావధికి కారావాసంతో గాని లేక రెండింటితో గాని, రెండవ మరియు ఆ తరువాత అపరాధములకు రెండు సంవత్సరముల దాకా వుండగల కాలావధికి కారావాసంతోను శిక్షింపబడదగియుండును.

(3) ఎవరేని వ్యక్తి, ఇన్‌స్పెక్టరుకు ఏదేని రిజిస్టరును గాని ఇతర దస్తావేజును గాని దాఖలు చేయవలసినదని అభ్యర్థించబడియుండియు అట్లు దాఖలు చేయుటలో లోపం చేయుచో, లేక దాఖలు చేయుటకు నిరాకరించుచో లేక ఏదేని సమాచారము నీయవలసినదని కోరబడియుండియు ఆ సమాచారము నిచ్చుటలో లోపం చేయుచో లేక ఇచ్చుటకు నిరాకరించుచో అతడు, అయిదు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుండును.

11. (1) ఈ చట్టము క్రింద అపరాధము ఒక కంపెనీ చేసినయెడల, ఆ అపరాధము జరిగినప్పుడు, ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమువహించిన మరియు దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతి వ్యక్తియును, ఆ కంపెనీయు ఆ అపరాధము చేసినట్లు భావించవలెను: మరియు తదనుసారంగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను: కంపెనీలచే అపరాధములు.

అయితే అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా ఆ అపరాధం జరిగినదని లేక అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తాను తీసికొనినట్లు రుజువు చేసినచో, ఈ ఉపపరిచ్ఛేదంలో నున్నదేదియు, అతనిని ఈ చట్టము క్రింద ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక వారి నిర్లక్ష్యం వలన ఆ అపరాధం జరిగినదని రుజువైన యెడల అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధమును చేసినట్లు భావించవలెను; మరియు తదనుసారంగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదం నిమిత్తం,-

(ఏ) "కంపెనీ" అనగా, ఏదేని నిగమనికాయమని అర్థము; ఈ పదపరిధియందు ఫర్మ్ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బీ) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా, ఫర్మ్‌లో భాగస్వామి అని అర్థము.

అపరాధముల సంజ్ఞానము మరియు విచారణ.

12. (1) మహానగర మేజిస్ట్రేటు న్యాయస్థానము లేక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము కన్న క్రింది న్యాయస్థానమేదియు ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఎట్టి అపరాధమును గాని విచారణ జరుపరాదు.

(2) ఏ న్యాయస్థానము గాని-

(ఏ) తనకు తెలిసిన మీదట గాని, సముచిత ప్రభుత్వం లేక ఈ విషయంలో దానిచే ప్రాధికారమొసగబడిన అధికారి చేసిన ఫిర్యాదుపై గాని తప్ప, లేక

(బీ) అపరాధము మూలంగా వ్యథితుడైన వ్యక్తి లేక ఏదేని గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థ లేక వ్యవస్థ చేసిన ఫిర్యాదుపై తప్ప,

ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

విశదీకరణ:- ఈ ఉపపరిచ్ఛేదం నిమిత్తం "గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థ లేక వ్యవస్థ" అనగా ఈ విషయములో కేంద్ర లేక రాజ్య ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఒక సాంఘిక సంక్షేమ సంస్థ లేక వ్యవస్థ అని అర్థము.

నియమములు చేయుటకు అధికారము.

13. (1) కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, ఈ చట్టపు నిబంధనలు నెరవేర్చుటకై నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను, అట్టి నియమములలో ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఏ) 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1)లో నిర్దేశించిన ఫిర్యాదు లేక క్లెయిము చేయవలసిన రీతి;

(బీ) ప్రతి నియామకుడు, తాను నియమించిన కార్మికులకు సంబంధించి, 8వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించవలసియున్న రిజిస్టర్లు, మరియు ఇతర దస్తావేజులు;

(సీ) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలయినంత శీఘ్రంగా, పార్లమెంటు ప్రతి సదనము సమక్షంలో అది అధివేశనములోనున్నపుడు మొత్తం ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకుమించి వరుసగా వచ్చు అధివేశనాలలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనం ముగియుటకు పూర్వం ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమం అట్లు మార్పుచేసిన రూపంలో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారంగా అది ప్రభావ రహితమైయుండును; అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వం ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగం కలిగించదు.

**ఆదేశముల నిచ్చుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.**

14. కేంద్ర ప్రభుత్వం రాజ్యములో ఈ చట్టమును అమలుపరచుటను గురించి రాజ్య ప్రభుత్వమునకు ఆదేశముల నీయవచ్చును.

**కొన్ని ప్రత్యేక కేసులలో చట్టము వర్తింపకుండుట.**

15. ఈ చట్టములో నున్నదేదియు—

(ఏ) స్త్రీలపట్ల ప్రత్యేక ఆదరణ చూపవలెనని ఏదేని శాసనములో గల నిబంధనలను పాటించుటలో స్త్రీల ఉద్యోగపు నిబంధనలను మరియు షరతులను ప్రభావితము చేయు కేసులకు, లేక

(బీ) (i) బిడ్డ పుట్టుటకు లేక పుట్టబోవు బిడ్డకు సంబంధించి, లేక

(ii) పదవీ విరమణ, వివాహము లేక మరణానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు లేక పదవీ విరమణ, వివాహము లేక మరణానికి సంబంధించి చేసిన ఏదేని నిబంధనకు సంబంధించి

స్త్రీలపట్ల చూపిన ప్రత్యేక ఆదరణకు వర్తించదు.

**ప్రఖ్యానము చేయుటకు అధికారము.**

16. సముచిత ప్రభుత్వం, కేసు పరిస్థితులన్నింటినీ పర్యాలోచించిన మీదట, ఏదేని స్థాపనలో లేక ఉద్యోగంలో పురుష మరియు స్త్రీ-కార్మికుల ప్రతిమూల్యము లేక ప్రత్యేక రకపు ప్రతిమూల్యమును గురించి వ్యత్యాసము లింగభేదమునుబట్టి కాకుండ ఇతర అంశముపై ఆధారపడియున్నట్లు అభిప్రాయపడినయెడల, ఆ ప్రభుత్వం అట్లని అధిసూచన ద్వారా ఒక ప్రఖ్యానము చేయవచ్చును; అట్టి వ్యత్యాసము నియామకుడు చేసినట్లు ఆపాదింపదగినట్టి ఏ కార్యమునైనను ఈ చట్టములోని ఏదేని నిబంధన యొక్క ఉల్లంఘనగా భావించరాదు.

**చిక్కులను తొలగించుటకు అధికారము.**

17. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వం ఆ చిక్కును తొలగించు నిమిత్తం ఆవశ్యకమని తమకు

తోచునట్టిదియు, ఈ చట్టపు నిబంధనలకు అననుగుణం కానట్టిదియు అయిన ఏదేని ఉత్తరువును అధిసూచన ద్వారా చేయువచ్చును:

అయితే, అట్టి ప్రతియొక ఉత్తరువు, దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రంగా, పార్లమెంటు ఉభయ సదనముల సమక్షమునందుంచవలెను.

రద్దు, మరియు వ్యావృత్తి. 1975 లోని 12.

18. (1) సమాన ప్రతిఫలాల అధ్యాదేశము, 1975ను ఇందు మూలముగా రద్దు చేయడమైనది.

(2) అట్లు రద్దు చేసినప్పటికిన్, అట్లు రద్దు చేయబడిన అధ్యాదేశము క్రింద చేసిన దేనిని గాని లేక తీసికొనిన ఏ చర్యను గాని (దాని క్రింద చేసిన ఏదేని అధిసూచన, నామనిర్దేశము, నియామకము, ఉత్తరువు లేక ఆదేశములతో సహా), అట్టి దానిని దేనినైనను చేసియుండినప్పుడు, లేక చర్యతీసికొని యుండినపుడు ఈ చట్టము అమలునందుండియుండిన ఎడల అట్లు ఈ చట్టము యొక్క తత్సమాన నిబంధనల క్రింద చేసినట్లు లేక తీసికొనినట్లు భావించవలెను.